31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం,ఆగస్టు 09 ,2026 పేజీలు : 8

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో బోనాల వేడుకలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను హుజు రాబాద్‌లోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాలను తయారు చేసి పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు పోతరాజుల వేషధారణలో ప్రదర్శించిన నృత్యాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు పాల్గొని బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ..బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని,మనపూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఈసంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని అన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని , రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించే పండుగే బోనాల ఉత్సవమని ఆషాడ మాసంలో ప్రముఖ దేవాలయాలతో పాటు గ్రామ గ్రామాన వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దాసరి తిరుపతియాదవ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భూసేకరణ, పునరావాసానికి నిధుల కొరత రానివ్వం

- రూ.5 వేల కోట్ల విడుదలకు లైన్ క్లియర్
- పెండింగ్ ప్రాజెక్టుల పనులు కొనసాగించేందుకు కలెక్టర్లకు ఆదేశాలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 08 :** రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం కోసం ప్రాధాన్యత ప్రాతిప దికన రూ.5 వేలకోట్లు సమకూర్చ డానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చా రని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి వెల్లడిం చారు.ఇందులో ఇప్పటికే రూ.2 వేల కో ట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్ల నిధుల విడుదల ప్రక్రియలో ఉందని తెలిపారు. నిధుల కొరత కార ణంగా పూర్తికావ డానికి చేరువలో ఉన్న ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోవ డానికి వీల్లేదనిస్పష్టం చేశారు. కరీంన గర్, జగిత్యాల,పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న సాగు నీటి ప్రాజెక్టులపై శనివారం హైదరా బాద్ సచివాలయంలోజరిగిన సమగ్ర సమీక్షలో మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి అధి కారులకు దిశానిర్దేశంచేశారు. వ్యవసా య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తోపాటు ఉమ్మడి కరీం నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమ తులను సాధారణ పరిపాల నా అంశాలుగా చూడకుండా అత్యంత ప్రాధాన్య అంశాలు గా తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు.ఏ ప్రాజె క్టుకు ఎంత నిధి అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవ ద్దని తెలిపారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక వద్ద ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామిరిజర్వాయర్ ను వేగంగా ముందుకు తీసుకె ళ్లాలని,ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ధర్మపురి, చొప్ప దండి, పెద్దపల్లి, రామ గుండం, మంథనినియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరు తుందని తెలిపారు.పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థ్యంతో రిజ ర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నా యాలను పరిశీలి స్తున్నట్లు,లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యి నట్లు, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలుకొనసాగుతున్నా యని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖ రులోగా డీపీఆర్ సమర్పిస్తా మని తెలిపారు.జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టుపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయని,ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థం గా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించ డం ప్రాజెక్టు లక్ష్యమని,మూడు బండ్లు, సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్త య్యాయి. అయితే బండ్-2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నట్లు, ప్రత్యామ్నాయ అటవీకరణకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించడం తోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన మిటిగేషన్ ప్లాన్‌కు ఆమోదం లభించినట్లు అధికారులు

-మిగతా 2లో

## ఎల్‌నినో ప్రభావంతో నీటి సంక్షోభం తీవ్రం కానుంది

- వరి సాగు మానుకొని ప్రత్యామ్నాయ పంటలను పండించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8:** ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగును విస్తరించకుండా తక్కువ నీటి అవసరం కలిగిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గడంతో పాటు వర్షాల మధ్య సుదీర్ఘ విరామాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల చెరువుల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల మట్టాలు గణనీయంగా తగ్గిపోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,010 చెరువులు ఉండగా ప్రస్తుతం కేవలం 268 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు మొత్తం సాగు అవసరాలను తీర్చేందుకు సరిపోవని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాల మట్టం ఇప్పటికే సగటున 1.12 మీటర్లు తగ్గిందని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షపాతం మరింత తగ్గితే భూగర్భ జలా లు ఇంకా దిగజారే అవకాశం ఉందన్నా రు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్‌ఆర్‌ఎ స్పీ)లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధా న్యంగా వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున వరి సాగుకు పూర్తి స్థాయిలో నీటి సరఫరాపై ఆధారపడలేమని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రస్తుతం లేదా ఇకపై కొత్తగా వరినాట్లు వేయడం, వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడం పూర్తిగా నివారించా లని సూచించారు. ప్రత్యామ్నాయ పంట ల సాగుతో నీటి వినియోగాన్ని తగ్గించా లని, వ్యవసాయ శాఖ సూచించిన కందు లు, పెసర, మినుములు, ఆముదం, జొన్న, సజ్జలు, తగిన తేమ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే మొక్కజొన్న వంటి తక్కువ నీటి అవసరం కలిగిన

-మిగతా 2లో

## అలరించిన ఆల్ఫోర్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు





### పాల్గొన్న నరేందర్‌రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8:** జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు అట్టహాసంగా, అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. విద్యార్థుల ఆటపా టలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శన లు, వివిధ వినోద కార్యక్రమాలతో కళా శాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ముందుగా అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు లు చదువులోనే కాకుండా అన్ని రంగా ల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విలి ద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా మరియు సృజనాత్మక కార్యక్రమాలను ప్రోత్సహిం చాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించా రు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకు న్నారు. వివిధ కేటగిరీలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు అద్భుతమైన

-మిగతా 2లో

## స్థంభంపల్లి ఆలయ ఆవరణలో బోరుబావి పనులు ప్రారంభం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 08 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో బోర్ వెల్ పనులను గ్రామ సర్పంచ్ భూపల్లి రాజయ్య,ఉపసర్పంచ్ యాగండ్ల గంగయ్య లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశ శ్రీధర్ ఆలయ చైర్మన్ చింతల రాజయ్య ఆలయ ధర్మకర్తలు, ఆలయ అర్చకులు వుంజలి పవన్, తిరునహరి సాయి క్రిష్ణ పురోహితులు అహోబిలం దీపక్ శర్మ నాయకులు ఏ ఎం సి డైరెక్టర్ సప్ప లింగయ్య , చంబర్తి కొమురయ్య, హరి ప్రశాంత్,అవ్వ సాయి క్రిష్ణ కమలాకర్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూసేకరణ, పునరావాసానికి...

**మొదటి పేజీ తరువాయి....** వివరించగా,మిగిలిన అనుమ తుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలనిమంత్రిఆదేశించారు.సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు.భూసేకరణ, ఆర్అండ్ఆర్ లేదా అటవీ అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచినా వెంటనే ప్రతిపాదనలు పంపండి. నిధులకు ప్రభుత్వం అత్యధికప్రాధాన్యం ఇస్తుంద ని ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు నీరు అందించడమే లక్ష్యమని మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి స్పష్టం చేశారు.సమీక్షలో నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్-ఇన్-చీఫ్ జనరల్,ఓ.వి. రమేష్బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో ప్రభావంతో నీటి...

**మొదటి పేజీ తరువాయి....** ప్రత్యా మ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, విత్తనాల లభ్యత, సాంకేతిక సూచనల కోసం రైతులు తమ పరిధిలోని వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## అలరించిన ఆల్ఫోర్స్ ఫ్రెషర్స్ డే వేడుకలు



**మొదటి పేజీ తరువాయి....** ప్రదర్శన కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబ రిచిన విద్యార్థులను ఎంపిక చేసి ప్రత్యే కంగా అభినందించి, బహుమతులు అందజేశారు. కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులకు ఈ కార్యక్రమం మంచి ఆత్మీయ పరిచయ వేదికగా నిలిచింది. విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతో పాటు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్లలో శ్రీనివాసుల మెగా రక్తదాన శిబిరం ప్రారంభం


### -రక్తదానం చేసిన 25 మంది.. ప్రతి నెల రెండో శనివారం సేవా కార్యక్రమాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 08 :** తెలంగాణ రాష్ట్ర శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం శనివారం కోరుట్లలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. కోరుట్ల శ్రీనివాసుల సేవా సంస్థ బాధ్యులు శ్రీరాముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనా రాయణ, సబ్ఇన్స్పెక్టర్ శ్యామ్రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీనివాసుల పేరు పెట్టుకోవడమే కాకుండా సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటామని నిరూపించిన శ్రీనివాసులను అభినందించారు. తలసేమియా బాధితులకు రక్తదానం ద్వారా అండగా నిలవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర శ్రీనివాసుల సేవా సంస్థ అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసుల పేరుతో నిర్వహిస్తున్న ప్రతి సేవా కార్యక్రమానికి కలియుగ దైవం శ్రీనివాసుని దైవానుగ్రహం ఉంటుందని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2,650 మందికి రక్తదానం చేయించామని తెలిపారు. ఇక ముందు కూడా రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. ప్రతి నెల రెండో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు, సహకరించిన శ్రీనివాసులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో 25 మంది రక్తదానం చేశారు. కార్యక్రమం గురించి ముందుగా సమాచారం అందక రక్తదానం చేయలేకపోయిన పలువురు వచ్చే నెల రెండో శనివారం జరిగే శిబిరంలో రక్తదానం చేస్తామని తెలిపారు. సేవా కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్, కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీత మాట్లాడుతూ రక్తదానం చేస్తే బలహీనపడతారనే అపోహ ప్రజల్లో ఉందని, అది నిజం కాదని తెలిపారు. సాధారణంగా శరీరం కోల్పోయిన రక్తాన్ని కొంతకాలంలో తిరిగి భర్తీ చేసుకుంటుందని, ఆరోగ్యవంతులైన అర్హులు రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని చెప్పారు. తలసేమియా బాధితుల కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్, వైద్యులు ప్రవీణ్, జగిత్యాల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది చిలువేరి ఉదయ ప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్ ప్రమిత, హెడ్ నర్స్ కృష్ణకుమారి, శానిటేషన్ సూపర్వైజర్ సంతోష్, మల్లికార్జున్, రియాజ్, జిల్లా వైద్య సిబ్బంది షరియా, కోరుట్ల శ్రీనివాసుల సేవా సంస్థ బాధ్యులు శ్రీరాముల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, సూర శ్రీనివాస్, బోగ శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, ఒటారికారి శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్, జాగిలం శ్రీనివాస్, ఉరుమడ్ల శ్రీనివాస్, తూమ్ శ్రీనివాసరావు, మండలోజు శ్రీనివాస్, ఉడ్నాల శ్రీనివాసరావు, ఇండికా శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని సేవలందించారు.

# పుస్తకంలోనే ప్రపంచం : జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవ సందేశం

### ఆగస్టు 9...జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం




పుస్తకం అనేది కేవలం కాగితపు పుటల సమాహారమే గాక, అది మానవ చైతన్యానికి, మేధస్సుకు, సంస్కృతికి ప్రతిబింబం. ఇది భావనలకు పరిమితం కాకుండా, విస్తృతంగా విరాజిల్లే మానసిక పరిపక్వతకు మార్గదర్శి. జ్ఞానాన్ని అక్షరాల్లో బంధించిన మహత్యం పుస్తకానికి మాత్రమే చెల్లుతుంది. చదివే ప్రతి పుట ఒక కొత్త లోకాన్ని ఆవిష్కరిస్తుంది. ఈ భావోద్వేగ, విజ్ఞాన మార్గదర్శి పుస్తకాన్ని గౌరవించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 9న జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం జరుపుకుంటారు. పుస్తకాన్ని ప్రేమించడమంటే జీవితం పట్ల ప్రేమను పొందడమే. పఠనాన్ని అలవాటు చేసుకోవడం అంటే మనుషుల్ని, సమాజాన్ని, ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే ఆత్మ కాంక్ష.ఈ దినోత్సవాన్ని ఎవరు ప్రారంభించారన్న దానిపై స్పష్టత లేకున్నా, ఈ రోజు ఉద్దేశం మాత్రం అపారంగా ఉంది. పఠన సంస్కృతిని నిలబెట్టడం, ముద్రిత పుస్తకాల విలువను గుర్తు చేయడం, చదవడం అనే నిర్జీవంగా మారుతున్న మానవ గుణాన్ని మళ్లీ జీవింపజేయడం ఈ దినోత్సవ ప్రయోజనంగా భావించాలి. డిజిటల్ యుగంలో చదువులు తెరవెనుక సెల్ఫోన్ తెరలకే పరిమితమై పోతున్న తరుణంలో, ముద్రిత పుస్తకాలను మళ్లీ జీవితంలోకి తీసుకొచ్చే ప్రయత్నంగా ఈ దినోత్సవాన్ని చూసుకోవాలి. చదవడం అనేది వ్యక్తిగత సాధన అయినప్పటికీ, సమాజ నిర్మాణంలో దీని పాత్ర అమూల్యం. చదివిన ప్రతి వ్యక్తి ఆలోచించ గలడు. ఆలోచన చేసిన ప్రతి ఒక్కరూ మార్పును ఆవిష్కరించ గలరు. మార్పే మానవ అభివృద్ధికి పునాది.పుస్తకం చదవడం అనేది చింతనకు మూలం. అది ఊహకు ఊత మందించే ఆచార వ్యవస్థ. ఒక్క పుస్తకం మనిషి జీవితాన్ని దిద్దుబాటు చేయగలదు. చదవడం ద్వారా వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్మించు కుంటాడు. శ్రద్ధ, ఏకాగ్రత, భావ వ్యక్తీకరణ, భాషా పటిమ, వివేచన, నిశ్చలత -- ఇవన్నీ చదివే అలవాటుతోనే వస్తాయి. ముఖ్యంగా చిన్ననాటి నుంచే చదివే అలవాటు పెంచితే, పిల్లలలో మేధో వికాసం, భావ ప్రకటన సామర్థ్యం, అపూర్వ ఆలోచన శక్తి అభివృద్ధి చెందుతాయి. చదివే పుస్తకం ఓ లోక దర్శనం, చదివిన పుటలు అనుభవాల చరిత్ర.భారతదేశం ప్రపంచానికి శబ్ద బ్రహ్మగా మారిన దేశం. ఇది శ్రుతి సంప్రదాయానికి పుట్టినిల్లు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, గృహసూత్రాలు, స్మృతులు మొదలైన అనేక పాఠ్య సంపదలు తరతరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. తాళ పత్రాలపై రాయడం మొదలై, అక్షరాల రూపంలో జ్ఞానం ముద్రించబడింది. మనకున్న ప్రాచీన పుస్తక సంపద ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసే స్థాయిలో ఉంది. వేదాలలో విజ్ఞానం, వ్యాకరణ, ఛందస్సు, సాహిత్య గ్రంథాలు, చాణక్య అర్థశాస్త్రం, శాస్త్రీయ దర్శనాలలో ఉపనిషత్తుల లోతు, మహాభారత రామాయణాల అఖండత, పురాణాల పురాతనత -- ఇవన్నీ పుస్తక రూపాల్లో మానవ చైతన్యానికి అక్షర ప్రతిరూపాలు.తెలుగు సాహిత్యంలో కూడా అనేక అపురూప గ్రంథ సంపద ఉంది. నన్నయ్య భావార్థంగా ముద్రించిన మహాభారతం, తిక్కన్న సాహిత్యం, పోతన భాగవతం, వేమన పద్యాలు, వివిధ శతకాలు, తాళ్ళపాక అన్నమాచార్య సంకీర్తనలు, త్యాగయ్య కీర్తనలు-- ఇవన్నీ కేవలం భక్తి భావనకే కాదు, భాషా శిల్పానికి, పాఠ్య పరంపరలకు చక్కటి ఉదాహరణలు. ఆధునిక తెలుగు సాహిత్యంలో విశ్వనాథ, మల్లాది, శ్రీశ్రీ, కందుకూరి, గురజాడ, ఆరుద్ర, వట్టికోట, యండమూరి, జంధ్యాల, రచయిత్రులు -- అనేక రచయితలు తమ రచనలతో పాఠకులను తాకిన తీరు స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సంకల్ప భరితమైన రచనలు పఠనానికి ప్రేరణగా నిలిచాయి.పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు లెక్కలేనివి. పుస్తకం మనకు నూతన భావనలు అందిస్తుంది, ఆత్మ విశ్వాసాన్ని నింపుతుంది, భాషలో మాధుర్యాన్ని పెంచుతుంది, లోతైన ఆలోచనకు అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా ఉహా శక్తిని ప్రేరేపించి, మనలోని సృజనాత్మకతను మేల్కొలిపే సాధన పుస్తకం. చదవడం అనేది మానసిక దృష్టి కోణాన్ని శుద్ధి చేస్తుంది. అది మనల్ని మెదడుతో, మనస్సుతో, కలుపుతుంది. ఇది యాంత్రికతను అధిగమించి ఆలోచనను పురిగొలిపే ప్రక్రియ.ఈ దినోత్సవాన్ని వ్యక్తిగతంగా జరుపుకోవడం కన్నా సామూహికంగా జరుపుకుంటే అధిక ప్రయోజనం. పాఠశాలలలో పఠన ప్రోత్సాహక కార్యక్రమాలు, గ్రంథాలయాల సందర్శనలు, పుస్తకాల చర్చలు, రచయితల ఉపన్యాసాలు వంటి కార్యక్రమాలు సమాజాన్ని పఠన పట్ల ఆకర్షించ గలవు. ఇంట్లో చిన్నారులకు పుస్తకాలను బహుమతిగా ఇవ్వడం ద్వారా వారికి చదవడం పట్ల ఆసక్తి కలిగించ వచ్చు. పాత పుస్తకాలను పాఠశాలలకు, స్వచ్ఛంద సంస్థలకు దానం చేయడం వల్ల పఠన వనరులు పెరుగుతాయి.

**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 08 :** మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కల్వాల గంగాధర్‌రావు తల్లి కల్వాల సత్యవతి (94) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి శనివారం గుల్లకోటలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మారం జలంధర్‌రెడ్డి, గుండాటి జితేందర్‌రెడ్డి, ఎండీ రియాజ్, మహిపాల్‌రెడ్డి,చుక్క శంకర్రావు, పడిదం నారాయణ,జల్లెల్ల కనకయ్య,పొన్నం తిరుపతి,గొల్లపల్లి రాజు,భూసారపు రమేష్, గోనె మల్లేశం, నవీన్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై రెండు గొర్రెలు మృతి



**చురకలు విలేకరి బుగ్గారం, అగష్టు (08) :** మండలంలోని బుగ్గారం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన పరమాల లచ్చన్నకు చెందిన రెండు గొర్రెలు గోపులాపూర్ రూట్‌లోని టవర్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాయి.ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు తెలపడం జరిగింది.మృతి చెందిన రెండు గొర్రెల విలువ దాదాపు రూ.45000 వేల వరకు ఉంటుందని బాధితుడు పరమాల లచ్చన్న తెలిపారు. విద్యుత్ షాక్ కారణంగా నష్టపోయిన తనకు న్యాయం చేసి, నష్టపరిహారం అందించాలని ఆయన అధికారులను కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పెదలసంక్షేమం

**- ముఖ్యమంత్రి సహాయనిథి చెక్కుల పంపిణీలో తెలంగాణ రాష్ట్ర వెల్మకార్పోరేషన్ చైర్మన్,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08) :** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పెదల సంక్షేమం అని తెలంగాణ రాష్ట్ర వెల్మకార్పోరేషన్ చైర్మన్,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామలకు చెందిన 10మంది లబ్ధిదారులకు రుపాయలు 6.35 లక్షల ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో బాగాంగ ముఖ్యమంత్రి సహయనిథి ద్వారా పేదలు, అసహాయులు, వైద్య అవసరాలు, విద్య, వ్యాపారాలు మొదలైన రంగాల్లో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు మొహమ్మద్ ముబీన్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 08 :** ప్రముఖ సీనియర్ పాత్రికేయులు, ఆంధ్రప్రభ కోరుట్ల ఆర్‌సీ మొహమ్మద్ ముబీన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కోరుట్ల ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్, జగిత్యాల విజయ్ గ్యాస్ట్రో అండ్ న్యూరో హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముబీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ.. మొహమ్మద్ ముబీన్ నిరుపేదలకు వైద్య సేవలు అందించడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని కొనియాడారు. పాత్రికేయుడిగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా తన వంతు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా సమాజ సేవతో పాటు వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తూ ఆల్వెల్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి, ఉన్నత విద్యను అభ్యసించిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. పాత్రికేయం, వైద్య సేవలు, పారిశ్రామిక రంగాల్లో నిరంతరం కృషి చేస్తూ సమాజ సేవలో ముందుకు సాగుతున్న మొహమ్మద్ ముబీన్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయ్ గ్యాస్ట్రో అండ్ న్యూరో హాస్పిటల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ వి. ప్రదీప్ కుమార్, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఎం. అమరావతి, హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులు వినయ్ శ్యామ్, నవీన్, సుభాష్, కోరుట్ల ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అబ్దుల్లా, అధ్యక్షుడు సంద శ్రీపతి, ప్రధాన కార్యదర్శి కోక్కుల శ్రీనివాస్, కోశాధికారి అశోక్, శ్రీనివాస్, స్వామి, నజీబ్ ఉల్లా, బారి, సలాం, ఆడెపు వెంకటేశ్, ఆడెపు గంగాధర్, రామ్‌మోహన్, సిద్దిక్ అలీ, కోమటి నరేష్, అంజద్ అలీ, సులేమాన్, రమేష్ తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**-చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి**

**-విద్యార్థులు,తల్లిదండ్రులు భయంతో ఉన్నారని ఆరోపణ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోషల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా పాఠశాలలోని విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆరోపిస్తు గ్రామ సర్పంచ్ బాస శ్రావణ్,పాలకవర్గం సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు.తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్,పాలక వర్గం ఈ నెల 6,న గురువారం ఇచ్చిన పిర్యాదు ప్రకారం ఉపాధ్యాయుడు గత కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు.పాఠశాల వాతావరణాన్ని కలుషితం చేస్తూవిద్యార్థులు,ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి ఉపాధ్యాయుడు పాఠశాలలో పనిచేయడం తమకు ఇష్టం లేదని సర్పంచ్, పాలక వర్గం స్పష్టం చేశారు.పాఠశాలలో జరిగిన సంఘటనలపై వెంటనే విచారణ జరిపి, ఉపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు, న్యాయం చేయాలని కోరుతు జిల్లా కలెక్టర్ తో పాటు,ఈ లేఖ కాపీని డిఈఓ జగిత్యాల లో ఇచ్చినట్లు లేఖలో పేర్కొన్నారు.

## వర్షకోండ పాఠశాలలో తెలంగాణ బోనాలు



**- అలరించిన మెహందీ వేడుకలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వర్షకోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ బోనాలు ,మెహందీ సంబరాలు కన్నులపండువ గా నిర్వహించారు.సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతూ, విద్యార్థుల్లో మన ఆచారాలపై అవగాహన పెంచేందుకు పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో మెహందీ డిజైన్లతో సందడి చేశారు.అనంతరం తెలంగాణ సంస్కృతికి ప్రతీకయైన బోనాలను భక్తిశ్రద్ధలతో ఎత్తి, పాఠశాల ప్రాంగణంలో ఊరేగింపుగా నిర్వహించారు.వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంధర్, సర్పంచ్ పోనుకంటి వెంకటి మాట్లాడుతూ మన సంస్కృతీ సాంప్రదాయాలు, పండుగల విశిష్టతను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.విద్యతో పాటు పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజాప్రతినిధులు, రాజేష్ ఎస్.ఎమ్.సి కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా బోనాల జాతర



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 08 :** తెలంగాణ సంస్కృతి, సాం ప్రదాయాలు,భక్తిభావాలు ఉట్టిపడేలా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో బోనాలజాతరను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు, జోగిని, పోతురాజుల విన్యా సాలు,నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభయాత్ర విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం చూపరులను విశేషం గా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల కరస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయా లను విద్యార్థులు అవగాహన చేసుకొని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే బోనాలజాతర నిర్వ హించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.డి శహిదొద్దిన్, రాజేష్, కృపాకర్, ప్రవంతి, వనజ,గౌతమి,సంధ్య, మల్లీశ్వరి , అండాల్, రజిత, సాత్విక, కళ్యాణి, సునీత, సాహితి, అనూష, రంజిత, సువర్ణ, స్వప్న,శిరీష,అనిత, సుమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పకీర్ కొండాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ రోదసిని శనివారం గ్రామంలోని పాఠశాల మాజీ చైర్మన్ సింగని మారుతి శాలువా కప్పి ఆమెను అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో బీఎల్‌వోగా విధులు నిర్వహిస్తూ వంద శాతం లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు రోదసిని అభినందించారు. ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంలో ఆమె చూపిన కృషి ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులు రశ్మిత, నవీన్, అంగన్‌వాడీ ఆయా రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 8 :** తెలంగాణ పోలీసు శాఖ నేర పరిశోధన విభాగం ఫోరెన్సిక్ ల్యాబ్‌లో (టీజీఎఫ్ఎస్ఎల్)లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన గొల్లపల్లి మండలం కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్ను పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం రవి మాట్లాడుతూ నేటి యువత డా. హరీష్ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని,నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హరీష్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సాయికృష్ణ, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి, సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, చౌట పెల్లి తిరుపతి, ఎల్లె రాజు, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్, చౌటపెల్లి రమేష్, ఆడెపు సంజీవ్, అడ్వకేట్ చిర్ర దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ట్రో జూనియర్ కళాశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల,ఆగస్టు 08 :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కోరుట్లలోని మాస్ట్రో జూనియర్ కళాశాలలో 'గోరింటాకు సంబరాలు' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని స్వయంగా గోరింటాకు తయారు చేసుకుని చేతులకు అందంగా అలంకరించుకున్నారు. సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో ఆనందోత్సాహాలను నింపింది.కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంప్రదాయంలో ఒక భాగమని, గోరింటాకు మహిళలు, అమ్మాయిల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 8 :** జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ బోగ శ్రావణిని ఆమె నివాసంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచులు తమ గ్రామాల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను గ్రామాల వారీగా కేటాయించి, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని కోరారు.తమ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులు, గ్రామీణ మౌలిక వసతులు తదితర అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, నిధుల కొరత కారణంగా అనేక పనులు పెండింగ్లో ఉన్నాయని సర్పంచులు బోగ శ్రావణి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం తమ వినతులను ఎంపీకి సమర్పించి, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూర య్యేలా కృషి చేయాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి సర్పంచుల సమస్యలను సానుకూలంగా విని, గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం సంబంధిత కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ ద్వారా నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జున్ను రాజేందర్, పొట్టవత్తిని సతీష్, గంగన్న, అయోధ్య గంగాధర్, రవి, మహేష్, వంశీ, సంతోష్, స్వామి రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**- ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పండుగల సాయన్న జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు**

**-సాయన్న సేవలను స్మరించిన నాయకులు, సంఘ సభ్యులు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (08) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రముఖ సామాజిక సేవకుడు, ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవ ప్రతీకగా గుర్తింపు పొందిన పండుగల సాయన్న జయంతి సందర్భంగా శనివారం అయన చిత్రపటానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, సభ్యులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముదిరాజ్ సమాజ అభ్యున్నతి కోసం పండుగల సాయన్న చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె కళ్ళు సజీవం

**-మరణాంతరం ఇద్దరికి కంటి చూపు**



చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 8 : ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన ఆవునూరి లావణ్య (21) రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆమె కళ్ళు సజీవంగా ఉన్నాయి. మరణించిన తమ బిడ్డ కళ్ళు సజీవంగా ఉండి మరో ఇద్దరికి చూపును ఇవ్వాలని కుటుంబ సభ్యులు భావించి నేత్రదానం చేశారు. కమలాపూర్ గ్రామానికి చెందిన ఆవునూరి లక్ష్మణ్ గంగ దంపతుల కూతురు లావణ్య గత గురువారం తిమ్మాపూర్ శివారులోని హనుమాన్ గండి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. విషయం తెలుసుకున్న కుటు ఒబ సభ్యులు ప్రభుత్వ అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. లావణ్య గత రెండు రోజుల నుండి చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించింది. రోడ్డు ప్రమాదంలో మరణించిన లావణ్య కళ్ళు దానం చేసి మరో ఇద్దరికి చూపును ఇవ్వాలని భావించిన ఆమె తల్లి గంగా, సోదరులు ఆవునూరి మహేష్, శ్రీనివాస్, ప్రదీప్ లు ఒప్పుకుని మృతురాలు లావణ్య కళ్లను ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి దానం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై రవీందర్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రామస్వామి, ఫోరెన్సిక్ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెన్నోజి జ్యోతి ప్రసాద్, ఆవునూరు మల్లేష్, చిట్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన సర్పంచ్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 8 :** ధర్మపురి మండలంలోని దోనూర్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఇటీవల మంజూరు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను గ్రామ సర్పంచ్ దాసరి పురుషోత్తం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను మరియు సాంకేతిక విద్యను అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశు ద్ధితో పనిచేస్తున్నదని తెలుపుటకు ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్లను మంజూరు చేయడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమం -మిజయవంతంగా జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించుటకు ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నరసింహులు, వార్డు మెంబర్ కొత్త పెల్లి ఆశన్న ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి సంధ్యం బట్ల సీతాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేసిపెద్ది స్వప్నప్రియ , గ్రామ యువకులు లెక్కల శ్రీకాంత్ తోట రమేష్, సిరిమల్లె సుధాకర్, ఆసం జలంధర్, గాండ్ల చంద్రయ్య, తోట మల్లయ్య మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా భారత రాష్ట్ర సమితి

**-ఆటో కార్మికుని కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత**

**-బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వరస కృష్ణహారి**




**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 08 :** ఆటో కార్మికుల సంక్షేమానికి భారత రాష్ట్ర సమితి అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకం ద్వారా బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మని వేణిరాజు కుటుంబానికి రూ. 5లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. బొమ్మని వేణిరాజు ఇటీవల ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని చాయి కేతిరి గద్దెకు ఢీకొని ప్రమాదంలో మృతి చెందగా,వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బీమా సాయం మంజూరైంది. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఎల్లారెడ్డిపేట మండల పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, మండల ఆటో యూనియన్ సభ్యుల సమక్షంలో చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో కార్మిక కుటుంబాలకు అండగా నిలిచే నాయకత్వమే నిజమైన నాయకత్వమని అన్నారు. ఆటో కార్మికుల భద్రత, సంక్షేమం కోసం కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలు కార్మిక కుటుంబాలకు నమ్మకాన్ని కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రమాద బీమా పథకం కార్మికుల పట్ల బీఆర్ఎస్ కట్టుబాటుకు నిదర్శనమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరస కృష్ణ హరి,నాయకులు బోల్లి రామ్మోహన్ , సర్పంచులు కొండ రమేష్ గౌడ్ ఎలగందుల నరసింహులు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి అందే సుభాష్ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు , నాయకులు కార్యకర్తలు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్‌లో వైభవంగా బోనాల పండుగ

**-సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల కోలాహలం**

**-ప్రత్యేక ఆకర్షణగా పోతరాజుల వేషధారణ**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ ఆగస్టు 08 :** తెలంగాణ రాష్ట్ర పండుగ, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాన్ని హనుమకొండ రాంనగర్‌లోని షైన్ హై స్కూల్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలు ఎత్తుకుని ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. అమ్మవారి వేషధారణలు, పోతరాజుల ప్రదర్శనలు పండుగ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాంనగర్ షైన్ హై స్కూల్ ప్రాంగణం నుండి భువనేశ్వరి మాత ఆలయం వరకు సాగిన ఈ శోభాయాత్రలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం తలపై బోనాలు ఎత్తుకొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించడమే లక్ష్యం. ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపల్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ... భావి భారత పౌరులైన చిన్నారులకు తెలంగాణ సంస్కృతి, ఆచారాలు మరియు సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ వేడుకల ను నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో బోనాలు,బతుకమ్మ, సంక్రాంతి, వినాయక చవితి వంటి ప్రధాన పండుగలను ఘనంగా నిర్వహిస్తూ, వాటి చారిత్రక,సాంస్కృతికప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తు న్నామని పేర్కొన్నారు. పిల్లల్లో భారతీయ సంస్కృతి పట్ల గౌరవాన్ని,మక్కువను పెంపొందిం చడమే తమ పాఠశాల ముఖ్య లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ దేవాదాయ శాఖ మంత్రి వద్దకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత

# శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం ఫైల్

**-ఏడు కోట్ల రూపాయలతో నిర్మాణం పనులకు త్వరలో టెండర్**

**-ఆధునిక హంగులతో అపురూప సుందరంగా ఆలయ నిర్మాణం**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 08 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అతి పురాతన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించిన ఫైల్ ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి అనం రాంనారాయరెడ్డి వద్దకు చేరింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఒత్తడి చేయడంతో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డిలు మాజీ మంత్రి ప్రస్తుత సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు టిఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుల ఒత్తిడితో వారు కూడా తనతోసన్నహితంగా ఉండే ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రితో మాట్లాడి అట్టి మంజూరు చేసి త్వరలోనే టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్లకు అప్పగించాలని కోరి మంత్రి వద్దకు టేస్కబ్ మాజీ చైర్మన్ కొండూరివీందర్ రావు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్యలను పంపినట్లు సమాచారం. వారు మంత్రిని కలిసి ప్రాధేయపడగా త్వరలోనే నిధులు మంజూరు చేసి టెండర్లు నిర్వహిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా అటు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలు ఇటు బిఆర్ఎస్ పార్టీ స్థానిక శాసనసభ్యులు కేటీ రామారావు టెస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యల ఒత్తిడి మేరకు ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేతశ్రీ వేణు గోపాలస్వామి ఆలయ నిర్మాణానికి ఏడు కోట్లు రూపాయల మంజూరు తో పాటు అట్టి నిర్మాణంపనులకు టెండర్లు నిర్వహించే అవకాశాలున్నాయి.

## మంచిర్యాల బీజేపీ ఇన్‌చార్జ్‌గా నరేంద్రచారి



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగస్టు 08 :** నిర్మల్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులైన బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండాజీ.నరేంద్రచారిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేంద్రచారి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని నరేంద్రచారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నగారి భూమయ్య, రావుల. రాంనాథ్, మెడిసేమ్మ.రాజు, పొన్నం నారాయణ గౌడ్, రచ్చ.మల్లేష్ తోట సత్యనారాయణ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరవింద హైస్కూల్‌లో బోనాల పండుగ వేడుకలు



**చురకలు ప్రతినిధి,నిర్మల్, ఆగష్టు, 08 :** సాంప్రదాయ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ఆరవింద హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులుగా సాంప్రదాయ దుస్తులు ధరించి బోనం, పోతరాజు వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు జానపద గీతాలు, నృత్యాలతో బోనాల పండుగ వైభవాన్ని ప్రతిబింబించారు. బోనాలతో ఊరేగింపుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులు పూలతో అందంగా అలంకరించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఈ నెల 10న జైల్ బరోకు వేలాదిగా తరలిరండి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 08 :** నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని జైల్ బరోకు పిలుపు నిచ్చారు. ఈ జైల్ భరో కు వీణవంక మండలం నుండి వేలాదిగా తల్లి రావాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. జైలు భరో కరపత్రాన్ని విడుదల చేశారు. దేశవ్యాప్తంగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను ఐక్యం చేస్తూ సమరశీలమైన పోరాటాన్ని ఉద్ధృతం చేసేందుకే ఈ జైలు భరో కార్యక్రమాన్ని ఎంతో ఉపయోగపడుతుంది. సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 8 :** ఫిర్యాదు దారుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి అని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ ఎం.రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు,కీలక రికార్డులు,కేసు ఫైళ్లను పరిశీలించారు.పెండింగ్ ఫిర్యాదులు, కేసులను సకాలంలో పరిష్కరించాలని, సిసిపిఎన్ఎస్‌లో కేసులు,ఇతర వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.నాణ్యమైన దర్యాప్తు చేపట్టి,కోర్టులతో సమన్వయంతో పనిచేస్తూ కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ,బాధితులకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్న ఏసీపీ,క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై పనిచేయాలని,నేరాల నివారణకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో మంథని సీఐ బుద్దె స్వామి,ఎస్ఐ సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన మన్నెంపల్లి బడి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 08 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఆషాఢ మాసం బోనాల పండుగ. ఆషాడ మాసం చివరి శనివారం సందర్భంగా మన్నెంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, స్థానిక సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ హాజరయ్యారు.విద్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి మట్టి కుండలను పసుపు,కుంకుమ,వేపాకులతో సుందరంగా అలంకరించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో కోలాహలంగా ఊరేగింపు తీశారు. సంప్రదాయ వేషధారణతో పిల్లలు దుస్తులు ధరించి,అమ్మవారి పాటలకు నృత్యం చేస్తూ ఉత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేసేందుకు పాఠశాలలో బోనాల వేడుక నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామమోహన్,ఉపసర్పంచ్ బూడిద కిషోర్, ఉపాధ్యాయులు తిరుపతి, రాజయ్య, శివ,సత్యనారాయణ,సుజాత,నరసింహస్వామి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదో వార్డులో గోరింటాకు ఉత్సవం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** హుజురాబాద్ పట్టణంలోని 5 వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత గారి ఆధ్వర్యంలో శనివారం మహిళలు గోరింటాకు ఉత్సవాన్ని నిర్వహించారు. మహిళలు ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం, దీన్ని ఒక ఉత్సవంలా నిర్వహించడం సంప్రదాయమని కౌన్సిలర్ సొల్లు సునీత అన్నారు. గోరింటాకు ఎర్రగా పండితే మంచి జరుగుతుందనే నమ్మకం విశ్వాసం అని తెలిపారు.కుల,మతాలకతీతంగా గోరింటాకు పండుగను నిర్వహించుకుంటారని,మహిళలు యువతులు ఆనందాన్ని పంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు పాల్గొన్నారు.

# డబ్బులు రాష్ట్రానివి డబ్బా బీజేపీది

**-యుఐడిఎఫ్ రుణం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది**

**-మున్సిపల్ ఎన్నికల్లో బండి సంజయ్ కేంద్రం నుండి నిధుల వరద తీసుకొస్తామని చెప్పారు ఇదేనా మీ వరద**

**-విలేకరుల సమావేశంలో సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 08 :** కరీంనగర్ లో అభివృద్ధి పనులన్నీ కేంద్రం నిధులతోనే జరుగుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా మాజీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ 50 కోట్లలో మొత్తం నేషనల్ హౌసింగ్ బ్యాంక్ కు రుణం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని అందులో కేంద్రంది ఒక్క రూపాయి కూడా వాటా లేదని అర్బన్ చాలెంజ్ ఫండ్ 840 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం 210 కోట్లు ఇవ్వగా హడ్కో రుణం 420 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని కేవలం 25 శాతం వాటా 210 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తుందని మొత్తం 840 కోట్లు కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నట్టు పదే పదే ప్రచారం చేసుకుంటున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్మార్ట్ సిటీ బ్యాలన్స్ 140 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు జమ చేసిందని కేంద్ర ప్రభుత్వ వాటా 70 కోట్లు ఇవ్వకుండా మొండి చేయి చూపిందని వీటన్నింటి పై బండి సంజయ్ కుమార్ చర్చకు సిద్ధమా అని నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. యుఐడిఎఫ్ మార్గదర్శకాల కాపీని బండి సంజయ్ కి ఇస్తానని,తన కార్యాలయానికి వస్తే కేంద్ర బలగాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తారేమో అని, అందుకే వాటిని పోస్టులో పంపిస్తానని తెలిపారు. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మొత్తం తామే అభివృద్ధి చేసుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.గతంలో ఐదేళ్లపాటు బీఆర్ఎస్ లో ఉన్న ఓ నేతతో తిరిగి తనను విమర్శించడానికి ప్రయత్నిస్తే కుదరదు అని, గత ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదు అంటూ విమర్శించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. యుసిఎఫ్ కింద మొదటి విడత ఎంపికలో కరీంనగర్ ఉండేట్టు కృషి చేయడాన్ని తాము అభినందిస్తున్నామని కానీ మొత్తం నిధులను కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది అని చెప్పటాన్ని ఖండిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.ఇప్పటికైనా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి కరీంనగర్ అభివృద్ధికి నిధులు తీసుకురావాలని యువతకు నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా ఏదైనా ప్రాజెక్ట్ తీసుకరావాలని లేకపోతే కరీంనగర్ ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నట్లుగా భావించవలసి వస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్,కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం,జగన్ రెడ్డి,నాయకులు పిట్టల రవీందర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లాయక్,కుర్ర పోచయ్య,ఎండి చాంద్,మామిడి సత్యనారాయణ రెడ్డి,బషీర్,భారీ,హనీఫ్,సాయిరాం,రమణా రెడ్డి,రాజ్ కుమార్,ఖలీల్,ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరిలో వీడని కుల వివక్ష రాక్షసి

**- అధికారుల నిమ్మకు నీరెత్తిన తీరుపై హెచ్చరిక!**

**- బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి బోయిని బాబు**




**చురకలు విలేఖరి చిగురుమామిడి :** అధికారం మారింది..పాలకులు మారారు..కానీ చిగురుమామిడి మండలం, సుందరగిరి గ్రామ పంచాయతీలో దళితుల పట్ల సాగుతున్న కుల వివక్ష రూపం మాత్రం మారలేదు! సుందరగిరి గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ల విధుల కేటాయింపు లో చోటుచేసుకున్న అసమానతలపై వివిధ రూపంలో అధికారుల దృష్టికి తీసుకుపోయినా బాధ్యులైన అధికారుల్లో చలనం రాకపోవడంపై దళిత సంఘాలు, బీఎస్పీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి నేత బోయిని బాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ... అధికారుల ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఎంపీడివోను మ్యానేజ్ చేస్తు బిల్ కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా...అదీకారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని బోయిని బాబు మండి పండారు.సమాన గ్రేడ్, సమాన వేతనం పొందుతున్న మల్టీ పర్పస్ వర్కర్లలో..ఉన్నత విద్యార్హతలు కలిగిన దళిత సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే( పాకి పనులకు) డ్రెయిన్ల శుభ్రత, పారిశుధ్య పనులకే పరిమితం చేస్తున్నారని అయన ఆరోపించారు. నియమావళి ప్రకారం పంచాయతీలో విధులు నిర్వర్తించేందుకు కార్యదర్శి, బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉన్నప్పటికీ,ఇతర సామాజిక వర్గానికి చెందిన ఒక వర్కర్‌కు ప్రత్యేకంగా బిల్ కలెక్టర్‌బాధ్యతలు అప్పగించి, పంచాయతీ ఆఫీసులోనే కార్యదర్శి పక్కన కుర్చీ వేసి కూర్చోబెట్టడం వెనుక ఉన్న అసలు మర్మమేంటని ప్రశ్నించారు .చదువుకున్న దళితులను పాకి పనుల కోసం చేతిలో గంప, చీపురు ఇచ్చి రోడ్లపైకి పంపడం..ఇతరులకు ఆఫీసు కుర్చీలు కట్టబెట్టడం రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కును కాలరాయడమేనని స్పష్టమవుతోందని ...ఈ వివక్షను అదీకారులకు తెలియ చేసిన మండల ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరుపుతారని భావిస్తే, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉంటూ కుల వివక్షను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విద్యార్హతల ఆధారంగా విధుల కేటాయింపులో పారదర్శకత పాటించాలని అయన డిమాండ్ చేశారు.

**ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం: బిఎస్పి హెచ్చరిక**

అధికారులు ఇకనైనా ఈ అంశంపై విచారణ జరిపి, మల్టిపుల్ ఉద్యోగులకు సమాన న్యాయం చేయాలని లేనియెడల సంబంధిత అధికారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేస్తామని న్యాయపరంగా పోరాడుతామని ఈ సందర్భంగా బాబు హెచ్చరించారు.

# గడ్డి మందు స్ప్రే చేసిన ఉప సర్పంచ్...అభినందించిన గ్రామస్తులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 08 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా పెరిగిన గడ్డిని నిర్మూలించడానికి ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ ముదిరాజ్ శనివారం గడ్డి మందు స్ప్రే చేశారు.ఉప సర్పంచ్ దేవేందర్ తన భుజానికి పంపును వేసుకుని గ్రామపంచాయతీ సిబ్బంది వార్డు మెంబర్లతో కలిసి గడ్డి మందు



స్ప్రే చేయడంతో గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో



ఉపసర్పంచ్ దేవేందర్ తో వార్డ్ మెంబర్ గోపాలు . ప్రకాష్ గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుశాంత్‌ది సాధారణ ప్రమాదం కాదు....అధికారుల నిర్లక్ష్యమే

**-భీమన్న గుట్ట అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి**
**-సుశాంత్ కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి**
**-టీఆర్ నగర్‌లో ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందించాలి**
**-మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 8 :** హాస్టల్ విద్యార్థి సుశాంత్‌ది సాధారణ ప్రమాదం కాదు. అధికారుల నిర్లక్ష్యమేనని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని టీఆర్ నగర్‌లో ఇటీవల కుంటలో పడి మృతి చెందిన మాల్యాల ఎస్టీ గురుకుల పాఠశాల 4వ తరగతి విద్యార్థి సుశాంత్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ నగర్‌కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన సుశాంత్ మాల్యాల ఎస్టీ గురుకుల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నాడని తెలిపారు.గుట్టలను అక్రమంగా తవ్వడం వల్ల ఏర్పడిన కుంటలో పడి బాలుడు మృతి చెందడం సాధారణ ప్రమాదంగా భావించడానికి వీల్లేదన్నారు.ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమీపంలోని భీమన్న గుట్టను అక్రమంగా తవ్వి మట్టిని తరలించారని జీవన్‌రెడ్డి ఆరోపించారు. గుట్టలు, మట్టి తవ్వకాలకు సంబంధిత పర్యావరణ, రెవెన్యూ, మైనింగ్ శాఖల నిబంధనలు పాటించాల్సి ఉంటుందని, అనుమతులు లేకుండా తవ్వకాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు.నర్సింగాపూర్ గుట్ట దశాబ్ద కాలంగా అక్రమ తవ్వకాలకు గురవుతోందని, నాలుగేళ్ల క్రితం అక్కడ కూడా గుంతలో పడి ఓ బాలుడు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు.అయినప్పటికీ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమని,గుట్టలను తొలగించడం,చెట్లను నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని జీవన్‌రెడ్డి అన్నారు. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలకు పర్యావరణ అసమతుల్యత కూడా ఒకకారణమని పేర్కొన్నారు.గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్య తనిస్తూ గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం కొందరు ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు స్వలాభం కోసం ప్రభుత్వ, ప్రకృతి సంపదను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులు, ప్రకృతి వనరులను పరిరక్షించడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని అన్నారు.హక్కుల కమిషన్ల దృష్టికి తీసుకెళ్తా అని జీవన్ రెడ్డి వెల్లడించారు. సుశాంత్ మృతి ఘటనను మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. మృతి చెందిన విద్యార్థులు గిరిజన వర్గానికి చెందినవారు కావడంతో ఎస్టీ కమిషన్, గిరిజన హక్కుల కమిషన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని చెప్పారు. పర్యావరణానికి విఘాతం కలిగించే తవ్వకాలపై పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా జగిత్యాల జిల్లాలో జరుగుతున్న గుట్టల తవ్వకాలను నిలిపివేయాలని జీవన్‌రెడ్డి కోరారు.గుట్టల మట్టికి బదులుగా వరద కాలువల్లో పేరుకుపోయిన మట్టిని వినియోగించాలని సూచించారు.గత పదేళ్ల క్రితం గుట్టలు ఏ విధంగా ఉండేవో, ప్రస్తుతం ఏ పరిస్థితిలో ఉన్నాయో గూగుల్ మ్యాప్‌ల ద్వారా పరిశీలించి తేడాను గుర్తించాలని కలెక్టర్‌ను కోరారు.పర్యావరణ అనుమతులు లేకుండా తవ్వకాలకు అనుమతులు ఇచ్చే అధికారం అధికారులకు ఉందా అని ప్రశ్నించారు. సుశాంత్ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఘటన జరిగిన సమయంలో మృతదేహాన్ని ముందు పెట్టుకుని ఆందోళన కొనసాగించడం ఇబ్బందికరంగా ఉండటంతో తాత్కాలికంగా విరమించుకున్నామని,కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.సుశాంత్ కుటుంబానికి పిల్లల విద్యతో పాటు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నర్సింగాపూర్, టీఆర్ నగర్ ప్రాంతాల్లో గతంలో రహదారి సౌకర్యం కల్పించామని, ప్రస్తుతం రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని జీవన్‌రెడ్డి అన్నారు. పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.టీఆర్ నగర్‌లో ఇప్పటికీ గుడిసెల్లో నివసిస్తున్న పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సుశాంత్ కుటుంబానికి టీఆర్ నగర్‌లోనే పట్టా మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.6 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సర్పంచులు శీలం సురేందర్, వంశీ, నాయకులు సిరాజ్, రజనీకాంత్, సురేశ్,తిరుపతి,బాబూమియా, జిలాని, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో తల్లికి తోడుగా..



**-హుజురాబాద్లో విషాదం**
**-తల్లికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన కుమార్తెలు**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** అనారోగ్యంతో తల్లి మృతి చెందితే..అన్నీ తామై కుమార్తెలు అంత్యక్రియలు నిర్వహించిన తీరు హుజురాబాద్‌లో పలువురి హృదయాలను కదిలించింది.వివరాల్లోకి వెళితే గోస్కుల సంపత్,అనిత లకు పదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు శివాత్మిక, చిన్న కూతురు హరిప్రియ. సంపత్ తల్లిదండ్రులు ఐదేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సంపత్ భార్య అనిత గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతూ శనివారం మృతి చెందింది. సొంత ఇల్లు కూడా లేకపోవడంతో.. అద్దె ఇంట్లోనే సంపత్,అనిత కుటుంబం నివసించింది. అద్దె ఇంట్లో అనిత మృతి చెందడంతో మృతురాలికి అంత్యక్రియలు నిర్వహించేందుకు స్మశాన వాటిక వద్దకు తీసుకువెళ్లారు. తల్లి మృతి చెందడంతో కుమార్తెలు రోదిస్తున్న తీరు, మెడలో దండలు వేసుకొని అంతిమయాత్రలో నడిచిన దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది.

# హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

**-హైదరాబాదులో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులతో విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 8 :** హైదరాబాదులోని డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రులకు విజ్ఞప్తిచేశారు.మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఉత్తమ్ కుమార్ రెడ్డి కరీంనగర్ ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి కాల్వల ప్రాజెక్టుకు రూ.70 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని, అలాగే పేలుళ్ల కారణంగా దెబ్బతిన్న తనుగుల చెక్‌డ్యామ్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఎల్నినో ప్రభావం వాళ్ళ వర్షపాతం తక్కువ ఉందని,వెంటనే కన్నెపల్లి పంపులు ఆన్ చేసి రైతాంగానికి సాగు నీరు అందించాలి అని కోరారు.జిల్లాలోని ప్రముఖ రామాలయంగా ఉన్న ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.30 కోట్లు మంజూరు చేయాలని, కమలాపూర్ పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీణవంక మండలంలోని డబుల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని, హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు గతంలో మంజూరైన రూ.15 కోట్ల చొప్పున నిధులతో పనులు ప్రారంభించాలని కోరారు. జమ్మికుంట హుజురాబాద్ పట్టణం లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు 80% పనులు పూర్తి కాగా రెండు పట్టణాలకి రెండు కోట్లు నిధులు అవసరమవుతాయని, జమ్మికుంట పట్టణం లో 100% పన్నులు వసూలు చేశారని, ఇన్సెంటివ్ గా రావాల్సిన రూ.3కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు నియోజకవర్గంలో ఇసుక రవాణా కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇసుక లభ్యత ఉన్నప్పటికీ రూ.1,500కు దొరకాల్సిన ఇసుక రూ.7,500వరకు విక్రయిస్తున్నారని, పెద్దపల్లి, మానకొండూర్ నియోజకవర్గాల్లో మాదిరిగా హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ట్రాక్టర్లకు ఆన్‌లైన్ విధానం లేకుండా ఇసుక తరలింపునకు అనుమతులు కల్పించాలని కోరారు.జమ్మికుంట మండలంలో బీపీ, షుగర్ మందులు అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని , వెంటనే మందులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కమలాపూర్ బస్టాండ్‌కు హాస్పిటల్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయాలని,పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సైదాబాద్‌లో ఇళ్ల పట్టాలను తిరిగి ఇవ్వాలని, హుజూరాబాద్ మీడియా మిత్రులకు గతంలో ఇచ్చిన పట్టాలను రద్దు చేశారని, వాటిని తిరిగి ఇవ్వాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. రద్దు చేసిన కొన్ని ప్రొసీడింగ్స్‌ను కూడా పునరుద్ధరించాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, దొంగతనాలు, హత్యలు పెరుగుతున్న నేపథ్యంలో లా అండ్ ఆర్డర్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.మంత్రులకు అభివృద్ధి పనులకు వినతి పత్రం ఇచ్చారు. మంత్రులు తన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెల్లడించారు.

## ఆర్ఎన్ఐ ఉన్న పత్రికలకు

# అక్రిడేషన్ ఇవ్వాలి



**-ఎల్లారెడ్డిపేట జర్నలిస్ట్ టీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ వినతి**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షులు పంజసంపత్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం గుర్తించి ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్ ఇచ్చిన ప్రతి పత్రికలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ సీనియార్టీ ప్రకారంగా ఇండ్లస్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా ఎన్నో కథనాలు రాస్తూ సమాజంలో ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా పనిచేస్తున్నటువంటి పాత్రికేయులు తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసినటువంటి పాత్రికేయులను మరువకుండా సంస్థ కార్డు ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వవిప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసును సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరడమైనది. మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయునది జర్నలిస్టులకు న్యాయం జరగాలని సంస్థ కార్డు ఉన్న ఇండ్ల స్థలం కేటాయించాలని కోరుతున్నాం .ఆర్థిక పరిస్థితులు బాగా లేక జర్నలిస్టుల అనేక కథనాలు రాసి కుటుంబ పోషణన సైతం భారంగామారి ప్రాణాలు సైతం తీసుకున్నటు వంటి జర్నలిస్టులు ఉన్నారు ఒక్కసారి ముఖ్యమంత్రి ఆలోచించాలని ఈ సందర్భంగా మేము కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంజ సంపత్ కుమార్ తో పాటుగా పోతుల గాంధీబాబు,రెడ్డిమల్ల సత్యనారాయణ,పండుగ బాబు, పుల్లూరి సత్యం,జనగామ రమేష్,ఏర్పుల నారాయణ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

